

శనగల బసవన్నకు పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ ప్రాంగణం లోని శనగల బసవన్నకు త్రయోదశి సందర్భంగా గురువారం శాస్త్రోక్తంగా ఈఓ ఎస్ లవన్న, అర్చకులు విశేష పూజలు నిర్వహించారు.



మంత్రాలయంలో భక్తుల రద్దీ

మంత్రాలయం: శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు గురువారం భక్తులు భారీగా మంత్రాలయానికి వచ్చారు. పీఠాధిపతి ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ముమ్మరంగా బదిలీలు

వివిధ శాఖల్లో బదిలీలు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారిని, రిక్వెస్ట్ కోరుకున్న వారిని బదిలీ చేస్తున్నారు.

8లో▸

న్యూస్‌రీల్

ఇంటర్ సప్లిమెంటరీ మూల్యాంకనం ప్రారంభం

కర్నూలు సిటీ: ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం గురువారం మొదలైంది. మొదటి రోజు గణితం, ఇంగ్లిషు, బొటనీ సబ్జెక్టుల మూల్యాంకన ప్రక్రియ ప్రారంభించారు. శనివారం ఫిజిక్స్, కెమిస్ట్రీ, సివిక్స్, కామర్స్ సబ్జెక్టుల మూల్యాంనం ప్రారంభం కానున్నట్లు ఇంటర్మీడియెట్ బోర్డు ఆర్ఐఓ ఎస్‌వీఎస్ గురవయ్య శెట్టి తెలిపారు.

నేటి నుంచి 'పది' సప్లిమెంటరీ పరీక్షలు

- 61 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

కర్నూలు సిటీ: పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందు కోసం జిల్లాలో 61 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫెయిల్ అయిన విద్యార్థులతో పాటు మార్కులు తక్కువ వచ్చిన వారు సైతం మొత్తం 33,287 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్ష కేంద్రాల్లోకి పర్యవేక్షకులు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లతో పాటు తనిఖీలకు వెళ్లే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లకూడదు. గణితం 10,178, తెలుగు 5,041, హిందీ 3,678 మంది, ఇంగ్లిష్ 1,215 మంది, సైన్స్ 8,592, సోషల్ పరీక్ష 4,580 మంది రాయనున్నారు.

గంట ముందుగానే చేరుకోవాలి

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని డీఈఓ రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఏ, బీ సెంటర్లుగా వేరు చేశామని, జిల్లాలో ఏ సెంటర్లు(పోలీసు స్టేషన్లకు దగ్గర ఉండేవి) 34, బి సెంటర్లు(పోలీసు స్టేషన్లకు 8కి.మీ లోపు ఉండేవి)27 ఉన్నాయన్నారు. పరీక్ష విధులు నిర్వహించేందుకు 61 మంది ముఖ్య పర్యవేక్షకులను, 61 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను, 610 మంది ఇన్విజిలేటర్లను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

దేవదాయ శాఖ ఏసీగా రామాంజనేయులు



కర్నూలు కల్చరల్: జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ)గా ఎం.రామాంజనేయులు నియమితులయ్యారు. ఈయన అనంతపురం జిల్లాలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి రానున్నారు. ఇక్కడ పనిచేస్తున్న కె.ఆదిశేషనాయుడు అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఎమ్మిగనూరు గ్రూప్ టెంపుల్స్ ఈవోగా ఉన్న గ్రేడ్–3 పి.దినేష్‌ను కర్నూలు –3 గ్రూప్ టెంపుల్ ఈవోగా, ఆదోని గ్రూప్ టెంపుల్స్ ఈవోగా ఉన్న పి.ఎస్.రాధాకృష్ణకు నాగలాపురం గ్రూప్ టెంపుల్స్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణిగా రంగలక్ష్మిదేవి



కర్నూలు(అర్బన్): జిల్లా ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారిణిగా జే రంగలక్ష్మిదేవి నియమితులయ్యారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జీ జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేసిన నేపథ్యంలో ... ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్‌పీఎస్ ఎన్ రెడ్డి కుడా వైస్ చైర్మన్‌గా డెప్యూటేషన్‌పై వెళ్లగా ఆయన స్థానంలో తూర్పు గోదావరి జిల్లాలో డీడీగా విధులు నిర్వహిస్తున్న రంగలక్ష్మిదేవిని ఇక్కడకు బదిలీ చేశారు. మరో నాలుగైదు రోజుల్లో ఆమె ఇక్కడ బాధ్యతలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.



సభా వేదికపై సీఎం వైఎస్ జగన్, మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, గుమ్మనూరు జయరాం, కలెక్టర్ సృజన, కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యేలు కంగాటి శ్రీదేవి, బాలనాగిరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, కర్నూలు మేయర్ రామయ్య తదితరులు

అడుగడుగునా అభిమానం.. కనుచూపు మేర జనసంద్రం.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాకతో పత్తికొండ పట్టణం హోరెత్తింది. పూల వర్షం కురిపిస్తూ.. చిరునవ్వుల స్వాగతం పలికింది. అక్కా.. చెల్లి.. అన్నా.. తమ్ముడు.. అవ్వా.. తాత బారులు తీరడంతో దారి పొడవునా ఆత్మీయత పరుచుకుంది. మా నమ్మకం నువ్వేనని.. మా భవిష్యత్తు నువ్వేననే ప్లకార్డులతో సభా ప్రాంగణం మురిసింది. సీఎం కురిపించిన వరాల జల్లులో మది తడిసి ముద్దయింది. నా నమ్మకం.. నా ధైర్యం మీరేనని, మీ బిడ్డ మంచి చేసింటే మీరే సైనికుల్లా నిలబడాలనే పిలుపునకు ప్రతి గొంతుక సంతోష తాండవం చేసింది.

– సాక్షి ప్రతినిధి, కర్నూలు

కొండంత జనం.. అభిమాన సంద్రం!



పత్తికొండ సభలో అశేష జనవాహినికి సీఎం వైఎస్ జగన్ అభివాదం



బహిరంగ సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

పోటెత్తిన పత్తికొండ

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అడుగడుగునా నీరాజనం
- దారి పొడవునా పూల వర్షం
- బారులు తీరి స్వాగతం పలికిన ప్రజలు
- సీఎం వరాల జల్లుతో పులకింత
- రూ.100కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్

పత్తికొండకు వరాల జల్లు

- ➡ పత్తికొండ నియోజకవర్గంలో 6వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.80 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు. కరువు ప్రాంతంలో నిండుగా పంటలు పండాలని, ఇక్కడి రైతుల ముఖాల్లో చిరునవ్వులు చిందాలని సీఎం కాంక్షించారు.
- ➡ రూ.10 కోట్లతో టమోటా ప్రాసెసింగ్ యూనిట్. రెండు నెలల్లోగా శంకుస్థాపన జరగాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ.
- ➡ ఉల్లిపాయల పొడి తయారీకి మ్యాపింగ్ చేసి అన్ని గ్రామాల్లో ఉత్పత్తి చేసేలా యూనిట్లను స్థాపించాలని కలెక్టర్‌కు ఆదేశం.
- ➡ పత్తికొండలో బీసీ సంక్షేమ బాలికల హాస్టల్ నిర్మాణానికి రూ.1.75 కోట్లు మంజూరు.
- ➡ కంబాలపాడు–కోయిలకొండ మార్గంలో లో లెవల్ వంతెన, మార్లెళ్ల – బొందిమడుగుల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధుల మంజూరు.
- ➡ వెల్దుర్తి మండలంలో కోర్టులో ఉన్న 113 మంది గృహ లబ్ధిదారులకు న్యాయం చేస్తామని హామీ.
- ➡ కృష్ణగిరి మండలంలోని గోకులపాడులో రూ.7.5 కోట్ల వ్యయంతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్.



మాటామంతి: సీఎం వైఎస్ జగన్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన విజయవంతమైంది. రైతుభరోసా ఐదో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు గురువారం ఆయన పత్తికొండకు విచ్చేశారు. ఉదయం ఓర్వకల్లుకు చేరుకున్న ముఖ్యమంత్రికి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, రామిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, హఫీజ్‌ఖాన్, సుధాకర్, ఆర్థర్, శిల్పా చక్రపాణిరెడ్డి, రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్, రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ సృజన, నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి పత్తికొండకు విచ్చేసిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్వాగతం పలికారు. ఆపై సీఎం బహిరంగసభ ప్రాంగణానికి చేరుకుని ప్రసంగించారు. పత్తికొండ నియోజకవర్గానికి హంద్రీ–నీవా ప్రధాన కాలువ నుంచి రూ.300 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 68 చెరువులకు నీరందించే ఇరిగేషన్ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ఇందులో 38 చెరువులు పత్తికొండ నియోజకవర్గంలో ఉన్నాయని.. త్వరలో పనులు పూర్తవుతాయని, త్వరలోనే తాను వచ్చి జాతికి అంకితం చేస్తానన్నారు. గాజులదిన్నె రిజర్వాయర్‌కు హంద్రీనీవా కాలువ నుంచి స్లూయిస్ ద్వారా ఒక టీఎంసీ అదనపు సామర్థ్యం పెంపుతో 4 టీఎంసీల నీటిని అందించేందుకు రూ.50 కోట్లతో పనులు పూర్తయ్యాయన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గోనెగండ్ల, కోడుమూరు మండలాలకు సాగునీరు, ఎమ్మిగనూరు, డోన్ పట్టణాలకు తాగునీరు అందుతుందన్నారు. ఎయిర్‌పోర్టు పూర్తి కాకుండానే చంద్రబాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించరని, తాము అధికారంలోకి వచ్చాక రూ.160 కోట్లతో ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేసి నిర్వహణలోకి తీసుకొచ్చామన్నారు. కర్నూలులో సిల్వర్‌జూబ్లీ కాలేజిని రూ.140 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.వెయ్యి కోట్లతో నంద్యాల, ఆదోని నియోజకవర్గాల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. కర్నూలులో రూ.500 కోట్లతో 'నేషనల్ లా యూనివర్సిటీ' నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ సంజీవ్‌కుమార్, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యేలు వై.బాలనాగిరెడ్డి, వై.సాయిప్రసాద్‌రెడ్డి, కర్నూలు ఎస్పీ కృష్ణకాంత్, జేసీ మౌర్య తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌పుట్ సబ్సిడీ మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం వైఎస్ జగన్

ఎటుచూసిన జనమే..

పత్తికొండలో ముఖ్యమంత్రిని చూసేందుకు జనాలు పోటెత్తారు. ఎటుచూసినా జనమే కన్పించారు. దారులన్నీ కిక్కిరిశాయి. కిలోమీటర్ల మేర జనాలు బారులు తీరారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగసభకు సీఎం వచ్చిన దారి పొడవునా నిలబడి 'సీఎం సీఎం.. జై జగన్' అంటూ నినాదాలు చేశారు. అందరికీ చిరునవ్వుతో అభివాదం చేస్తూ ముఖ్యమంత్రి ముందుకు కదిలారు. పత్తికొండ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి సభ నిర్వహించిన రానంత జనం వచ్చినట్లు స్థానికుల్లో చర్చ జరిగింది. హెలిప్యాడ్ వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులతో సీఎం ప్రత్యేకంగా ముచ్చటించారు. అంతకు ముందు రైతులతో, పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ముఖ్యమంత్రి గ్రూపు ఫొటో దిగారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కర్నూలు జిల్లా రైతుల ఖాతాల్లో రూ.215కోట్లు జమ

జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక, వైఎస్సార్ ఆసరా, పెన్షన్ కానుక, ఇంటి పట్టాల పంపిణీ, జగనన్న గోరుముద్ద, వసతి దీవెన, జగనన్న అమ్మ ఒడి, జగనన్న తోడు, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ నేతన్న నేస్తం, వైఎస్సార్ కాపు నేస్తం వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా కర్నూలు జిల్లాలో 2.7కోట్ల మంది లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.5,380 కోట్లను జమ చేసింది. 5వ విడత రైతు భరోసా కింద కర్నూలు జిల్లాలో 2,86,913 మంది రైతులకు రూ.215 కోట్ల లబ్ధి కలిగింది. అన్ని వర్గాల ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని సీఎం చూస్తున్నారు. జిల్లా అభివృద్ధికి న్యాయ సంస్థలను ఏర్పాటు చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనువుగా, శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తున్న సీఎం ఆశయాలకు మేం పాటుపడతాం.

– డాక్టర్ జి.సృజన, కర్నూలు జిల్లా కలెక్టర్

మెరుపు తీగలే మృత్యుపాశాలై..

- వేర్వేరు చోట్ల ఐదుగురు మృతి
- తొమ్మిది మందికి గాయాలు

ఆలూరురూరల్/ఉయ్యాలవాడ/గడివేముల/కోసిగి: పిడుగులు మృత్యుపాశాలయ్యాయి. వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లిన ఐదుగురిని బలితీసుకున్నాయి. మరో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గురువారం వేర్వేరు చోట్ల జరిగిన పిడుగుపాటు ఘటనలు పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపాయి. హాలహర్వి మండలం బొళగోట గ్రామానికి చెందిన భువన గౌడ కుమారుడు, కట్టెగౌడ్ కుమార్తె వివాహం గురువారం అదే గ్రామంలోని బసవన్న ఆలయంలో జరిగింది. వివాహ వేడుకకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన బంధువులు హాజరయ్యారు. పెళ్లి తంతు ముగిసిన అనంతరం వీరు స్వగ్రామాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఉన్నట్టుండి వర్షం ప్రారంభం కావడంతో ఆలయం బయట చెట్టు కిందకు చేరగా పిడుగు పడింది. దీంతో కర్ణాటక రాష్ట్రం శిరుగుప్ప నియోజకవర్గం బొమ్మశాపురకు చెందిన బసవరాజ్ గౌడ్ (30), ఉత్తనూరు గ్రామానికి చెందిన శేఖర్ గౌడ్ (31) అక్కడికక్కడే మృతిచెందారు. బళ్లారి నియోజకవర్గం ధర్మసాగర్‌కు చెందిన తిమ్మన గౌడ్, శిరుగుప్ప నియోజకవర్గం మదిరెకు చెందిన బసవన్న గౌడ్‌కు తీవ్రగాయాలయ్యాయి. బొళగోటకు చెందిన బొళగోట గౌడ్, విశ్వనాథ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రలను 108 వాహనంలో ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్స చేయిస్తున్నారు. ప్రమాద ప్రాంతాన్ని పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్, హాలహర్వి తహసీల్దార్ మల్లికార్జున పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణ స్వామి పరామర్శించారు.



మృతిచెందిన బసవరాజ్ గౌడ్, శేఖర్ గౌడ్

పొలం పనులకు వెళ్లి..

కోసిగి మండల పరిధిలోని వందగల్లు గ్రామానికి చెందిన మాలదాసరి చిన్న వీరేష్ (30) అనే రైతు పొలంలో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం సాయంత్రం భార్య రత్నమ్మతో కలిసి పొలం పనులకు వెళ్లాడు. భారీ ఉరుములు, మెరుపులతో వర్షం రావడంతో చెట్టుకింద తలదాచుకునేందుకు వెళ్లగా పిడుగు పడి మృతి చెందాడు. భార్య రత్నమ్మ గాయాలతో బయటపడింది. ఆమెను చికిత్స నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



భర్త మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య

బర్రెలు మేపేందుకు వెళ్లి..

ఉయ్యాలవాడ మండలం తుడుమలదిన్నె గ్రామ సమీపంలోని పొలాల్లో పిడుగు పడడంతో చక్రవర్తి(20) మృతి చెందాడు. బర్రె లు మేపేందుకు వెళ్లగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో బర్రె కూడా మృత్యువాత పడింది. బందెల ఓబయ్యకు ముగ్గురు సంతానం కాగా మొదటి కుమారుడు చక్రవర్తి నంద్యాల పట్టణంలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.



చక్రవర్తి మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

ఇద్దరికి అస్వస్థత

గడివేముల గ్రామానికి చెందిన దూదేకుల మాసుంవలి, దూదేకుల మాబాషాలు కలిసి పొలంలో గోంగూరను కొత కోస్తుండగా కొద్ది దూరంలో పిడుగు పడటంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

విద్యార్థి మృతి

కోసిగి మండల పరిధిలోని పెద్ద బొంపల్లి గ్రామానికి చెందిన బురుగోని రామాంజినేయులు, లక్ష్మి దంపతుల రెండో కుమారుడు చిన్న నరసింహులు(18) పిడుగు పాటుకు మృతి చెందాడు. నంద్యాలలో డిప్లమో ద్వితీయ సంవత్సరం (మెకానికల్ ఇంజనీరింగ్) చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో సొంత గ్రామానికి వచ్చి వ్యవసాయ పనులకు వెళ్లాడు. గురువారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. పొలంలో పనులు చేస్తున్న ఆ విద్యార్థి పిడుగు పాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి అయినా తమ కుమారుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులతో పాటు కుటుంబసభ్యులు పొలంకు వెళ్లి చూశారు. అక్కడ విగత జీవిగా పడి ఉన్న కుమారున్ని చూసి కన్నీటి పర్యంతం అయ్యారు.



చిన్న నరసింహులు (ఫైల్)

సాంఘిక సంక్షేమ శాఖలో 9 మంది అధికారులు బదిలీ

కర్నూలు(అర్బన్): రాష్ట్ర ప్రభుత్వం బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయడంతో సాంఘిక సంక్షేమ శాఖలో వివిధ జిల్లాల్లో జేడీ, డీడీలుగా విధులు నిర్వహిస్తున్న తొమ్మిది మంది అధికారులను స్థానచలనం చేస్తూ ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరులో జేడీగా పనిచేస్తున్న ఎస్.మధుసూదన్‌రావును అనంతపురం, వైఎస్సార్ కడప జిల్లాలో జేడీగా పనిచేస్తున్న వి.జయప్రకాష్‌ను ఏలూరుకు బదిలీ చేశారు. అలాగే అనంతపురం డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డిని శ్రీకాకుళం, వెయిటింగ్‌లో ఉన్న కె.సరస్వతిని వైఎస్సార్ కడపకు, వెయిటింగ్‌లో ఉన్న మరో డీడీ ఎం.రమాదేవిని డైరెక్టరేట్‌కు బదిలీ చేశారు. అదేవిధంగా శ్రీకాకుళం డీడీ కె.రామారావును విశాఖపట్నం, తూర్పు గోదావరి నుంచి డీడీ జే.రంగ లక్ష్మిదేవిని కర్నూలుకు, విశాఖపట్నం డీడీ రమణమూర్తిని తూర్పు గోదావరి జిల్లాకు బదిలీ చేశారు. చిత్తూరులో విధులు నిర్వహిస్తున్న రాజ్యలక్ష్మిని అక్కడే ఉంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

నీరా'జనం'


బారులు తీరిన అభిమానం.. పత్తికొండలో సీఎం బహిరంగ సభా ప్రాంగణం నిండి బయట నిల్చున్న ప్రజలు

రైతుల్లో భరోసా నింపేందుకు పత్తికొండకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఊరువాకిలి అపూర్వ స్వాగతం పలికింది. కరువు నేలను సస్యశ్యామలం చేస్తున్న జననేతపై జనం కొండంత అభిమానం చూపుతూ పూల వర్షం కురిపించారు. దారులన్నీ సభ వైపు అన్నట్లుగా ఎటు చూసినా జనసంద్రమే కనిపించింది. సభలో జగనన్న నినాదాలు హోరెత్తాయి. 'మా నమ్మకం నువ్వే జగనన్న' ప్లకార్డులు ప్రదర్శించారు. సీఎం ప్రసంగాన్ని ప్రజలు ఆసక్తిగా విని జేజేలు పలికారు. - పత్తికొండ


అభిమానం విరులై.. బస్సు పైకి పూలు విసురుతున్న అభిమానులు


మహానేతకు నివాళి: తండ్రి వైఎస్సార్ విగ్రహానికి నమస్కరిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



గుర్తుగా.. సీఎంకు జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్ సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య తదితరులు






అపూర్వ స్వాగతం.. సీఎంకు స్వాగతం పలుకుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, డీఐజీ సెంథిల్ కుమార్, ఎస్పీ కృష్ణకాంత్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్


ఢమురక శబ్దాలతో గొరవయ్యల స్వాగతం

అన్న బయటికొస్తే ఇట్లుంటాది..


అన్నను చూసిన ఆనందం.. పూలతో సిద్ధంగా ఉన్న మహిళ


ప్రగతి పతాకం.. జెండాలు, ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న ప్రజలు


జ్ఞాపకాలు బంధిస్తూ.. జననేతను సెల్‌ఫోన్‌తో ఫొటోలు తీస్తున్న అభిమానులు

ఇంటర్ విద్యార్థి దుర్మరణం

- మరో ఇద్దరి పరిస్థితి విషమం


మృతి చెందిన నటరాజ్

మహానంది: గోపవరం మెట్ట వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఇంటర్ విద్యార్థి దుర్మరణం చెందాడు. మరో నలుగురు తీవ్రంగా గాయపడగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మహానంది ఎస్‌ఐ నాగేంద్రప్రసాద్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నందిపల్లె గ్రామానికి చెందిన సద్దల రామపుల్లయ్య, పద్మావతి దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్నకుమారుడు నటరాజ్(18) ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఆళ్లగడ్డలో జరుగుతున్న బంధువుల వివాహానికి నటరాజ్‌తో పాటు అదే గ్రామానికి చెందిన సురేష్, అయ్యలూరుకు చెందిన శ్రీనివాసులు బైక్‌పై వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా గోపవరం మెట్ట వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో గాజులపల్లె రైల్వేస్టేషన్ గ్రామానికి చెందిన మురారి శంకర్ గౌడు, ఆయన కుమారుడు మురారి సిద్ధార్థ గౌడు బైక్‌పై నంద్యాల నుంచి వస్తుండగా ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నటరాజ్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మరో బైక్‌పై ఉన్న మురారి శంకర్‌గౌడు తలకు తీవ్ర గాయాలు కావడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. శ్రీనివాసులు పరిస్థితి విషమంగా ఉంది. గాజులపల్లె ఆర్‌ఎస్‌కు చెందిన మురారి శంకర్‌గౌడు నంద్యాల రైల్వేస్టేషన్‌లో పార్సిల్ సర్వీస్‌లో పనిచేస్తూ కుమారుడు సిద్ధార్థగౌడును పాలిటెక్నిక్ కోర్సులో చేర్పించేందుకు నంద్యాలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. నటరాజ్ మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

మురి'పింఛన్'

- ఠంచన్‌గా పింఛన్ల పంపిణీ
- అవ్వాతాతల్లో వెల్లివిరిసిన ఆనందం

కర్నూలు(అగ్రికల్చర్): తెల్లవారకముందే తలుపు తట్టి ఠంచన్‌గా పింఛన్ అందజేయడంతో అవ్వాతాతల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది. పొలాల్లో పనిచేస్తున్న వారికి, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అక్కడే పింఛన్ కానుక అందచేయడం విశేషం. కర్నూలు నగరంలోని 25వ వార్డు దేవనగర్‌కు చెందిన హేమలత అనే మహిళ పక్షవాతంతో కర్నూలు సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతుండగా.. వార్డు వలంటీరు ఆస్పత్రికే వెళ్లి పింఛన్ అందజేశారు. కర్నూలు జిల్లాలో 2,37,462 లబ్ధిదారులు ఉండగా మొదటి రోజు గురువారం సాయంత్రానికి 1,57,739 మందికి, నంద్యాల జిల్లాలో 2,14,939 మంది లబ్ధిదారులు ఉండగా 1,65,654 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా డీఆర్‌డీఏ–వైకేపీ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట సుబ్బయ్య, డీఆర్‌డీఏ అదనపు పీడీ షరీఫ్ పర్యవేక్షించారు. వేలిముద్రలు, ఐరీష్ నమోదు కాని వారికి ముఖ గుర్తింపు ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తారు.


కర్నూలు గాలిగేరిలో ఐరీస్ గుర్తింపు ద్వారా పింఛన్ అందజేస్తున్న దృశ్యం

ఈ నెల 5వ తేదీ వరకు పింఛన్ల పంపిణీ జరుగుతుంది.

ఒక్కరోజే రూ. 7 కోట్ల పింఛన్ల పంపిణీ

కర్నూలు (టౌన్): నగరపాలక సంస్థ పరిధిలో ఒక్కరోజే రూ. 7.17 కోట్ల పింఛన్ల మొత్తాన్ని పంపిణీ చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుంచే సామాజిక పెన్షన్లు పంపిణీ చేపట్టారు. నగరంలోని 136 సచివాలయాల పరిధిలో వార్డు వెల్ఫేర్ కార్యదర్శులు, వలంటీర్లు అర్హులైన పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ మొత్తం అందజేశారు. నగరంలో అర్హులైన పింఛనుదారులు 32,418 మంది ఉన్నారు. గురువారం ఒక్కరోజే 25,522 మందికి రూ.7,17,59,500 పంపిణీ చేశారు.

టీజీపీ మరమ్మతుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ వెంకటరమణయ్య

చాగలమర్రి: తెలుగుగంగ ప్రధాన కాలువలో 36, 37 బ్లాక్‌లలో జరుగుతున్న మరమ్మతులను టీజీపీ ఎస్ఈ వెంకటరమణయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన డిస్ట్రిబ్యూటరీ కాలువలలో జీప్ ట్రాక్, పూడిక తీత పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన కాల్వ దెబ్బతిని గండి పడటంతో వంద ఎకరాల్లో నీరు నిలిచి వ్యవసాయానికి ఉపయోగపడటం లేదన్నారు. ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి చొరవతో ఆళ్లగడ్డ డివిజన్ పరిధిలోని 35, 36, 37 బ్లాక్‌ల్లో 120 పనులకు సంబంధించి రూ.18 కోట్లు మంజూరయ్యాయన్నారు. త్వరలో పనులు పూర్తవుతాయన్నారు. ఆయన వెంట ఆళ్లగడ్డ ఈఈ శివశంకర్ రెడ్డి, డీఈ గోవింద రాజులు, ఏఈలు తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా బదిలీలు

కర్నూలు(అగ్రికల్చర్): వివిధ ప్రభుత్వ శాఖల్లో బదిలీలు ముమ్మరంగా సాగుతున్నాయి. వ్యవసాయ శాఖలో 12 మంది మండల వ్యవసాయ అధికారులు బదిలీ అయ్యారు. ఒకే చోట 5 ఏళ్లకుపైగా పనిచేస్తున్న వారితో పాటు రిక్వెస్ట్‌పై పలువురు ఏవో,ఏడీఏలు బదిలీ అ య్యారు. ఏడీఏల్లో ఎమ్మిగనూ రు ఫామ్‌లో ఉన్నఅరుణలతను తంగడంచె ఫామ్‌కు, తంగడంచెఫామ్‌లో ఉన్న సాగునులోచన (ప్రస్తుతం కర్నూలు పురుగుమందుల ల్యాబ్‌లో ఆన్‌డ్యూటీ పై ఉన్నారు)ను అనంతపురం ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌కు బదిలీ చే శారు.అనంతపురం ల్యాబ్‌లో ఉ న్న శైలా కుమారి ఎమ్మిగనూరు సీడ్ టెస్టింగ్ ల్యాబ్‌కు బదిలీ అ య్యారు.ఎమ్మిగనూరు సీడ్ టెస్టి ంగ్ ల్యాబ్ ఏడీఏ మాధవిని వైఎస్ఆర్ జిల్లా డీఏవో ఆఫీసుకు బదిలీ చేశారు. కమిషనరేట్‌లో ఏడీఏగా పనిచేస్తున్న ప్రవీణ్ ఎమ్మిగనూరు ఫామ్ ఏడీఏగా బదిలీ అయ్యారు. ఏడీఏలతో పాటు పలువురు ఏవోలు బదిలీ అయ్యారు.

పశుసంవర్ధకశాఖలో..

కర్నూలు(అగ్రికల్చర్): పశుసంవర్ధకశాఖలో పరిమితంగా బదిలీలు జరిగాయి. సహాయ సంచాలకుల్లో ఒకరు కర్నూలు జిల్లా నుంచి చిత్తూరు జిల్లాకు బదిలీ కాగా...మరొకరు గుంటూరు నుంచి కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. బనవాసి ఘనీకృత వీర్య కేంద్రం సహాయ సంచాలకులు రూపాసుందరిని చిత్తూరు జిల్లా చంద్రగిరి ఏరియా వెటర్నరీ హాస్పిటల్స్ సహా య సంచాకులుగా బదిలీ చేశారు. గుంటూరు జిల్లాకు చెందిన సహాయ సంచాలకులు రాఘవయ్య బనవాసి ఘనీకృత వీర్య కేంద్రం సహాయ సంచాలకులుగా రానున్నారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లలో కృష్ణగిరి మండలం కటారుకొండ నుంచి డాక్టర్ బి.సునీల్‌కుమార్ అనంతపురం జిల్లా కనగానపల్లికి బదిలీ అ య్యారు. తుగ్గలి మండలం ముక్కెళ్లలో ఉన్న డాక్టర్ వి.వినయ్‌కుమార్‌ను కృష్ణగిరి మండలం కటారుకొండపశువైద్యశాలకు బదిలీ చేశారు. అనంతపురం జిల్లా లో ఉన్న డాక్టర్ డీసీ హుసేనీని ప్యాపిలి మండలం ఎస్.రాచర్ల పశువైద్యశాలకు బదిలీ చేశారు.

ఏడుగురు డిప్యూటీ సర్వేయర్ల బదిలీ

కర్నూలు(సెంట్రల్): సాధారణ బదిలీల్లో భాగంగా సర్వే విభాగంలో ఏడుగురు డిప్యూటీ సర్వేయర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఏడీ పవన్‌కుమార్ తెలిపారు.

విద్యుత్ శాఖలో

కర్నూలు(రాజ్‌విహార్): దక్షిణ ప్రాంత విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఏఈలతో పాటు జూనియర్ ఇంజినీర్లు, అకౌంట్స్ అధికారులకు స్థాన చలనం కలిగింది. కర్నూలు బళ్లారి రోడ్డు సెక్షన్ ఏఈగా విధులు నిర్వహిస్తున్నఎస్.రఫీక్ అహ్మద్‌ను మద్దికెర ఏఈగా, హెచ్‌టీ మీటర్స్‌లో పనిచేస్తున్న ఎండి ఖలీల్ పాషాను గడివేముల ఏఈగా బదిలీ చేశారు.

హెచ్‌డబ్ల్యూఓలకు..

కర్నూలు(అర్బన్): సాంఘిక సంక్షేమ శాఖలో ఏడుగురు వసతి గృహ సంక్షేమాధికారులు (హెచ్‌డబ్ల్యూఓలు) బదిలీ అయ్యారు. నందవరం నుంచి జీ రాముడును కోడుమూరుకు, పత్తికొండ నుంచి రమేష్‌ను జొన్నగిరికి, కోడుమూరు నుంచి బెన్నమ్మను కర్నూలుకు, కర్నూలు నుంచి కరుణలతను డోన్కు, నందికొట్కూరు నుంచి ముంతాజ్ బేగంను బనగానపల్లెకు బదిలీ చేశారు. కోడుమూరు ఎస్సీ బాలికల వసతి గృహం ఇన్‌చార్జ్ బాధ్యతలను బీసీ హెచ్‌డబ్ల్యూఓ కనకలతకు అప్పగించారు. కోసిగి ఐడబ్ల్యూసీలో ఉన్న సిద్ధప్పను ఆదోనికి, సెలవులో ఉన్న నాగరాజుకు పత్తికొండ ఐడబ్ల్యూసీకి పోస్టింగ్ ఇచ్చారు.

బదిలీ అయిన ఏవోల వివరాలు ఇలా ఉన్నాయి...

పేరు	ప్రస్తుతం స్థానం	బదిలీఅయిన స్థానం
నరేంద్రకుమార్	హొళగొంద	ఆస్పరి
మునెమ్మ	ఆస్పరి	పత్తికొండ టెక్నికల్
పాపిరెడ్డి	ఆదోని	ఎమ్మిగనూరు ఫామ్
రవి	ఎమ్మిగనూరు ఫామ్	మద్దికెర
హేమలత	మద్దికెర	గోనెగండ్ల
రాజకిశోర్	గోనెగండ్ల	ఎమ్మిగనూరు ఫామ్
అశోక్‌కుమార్‌రెడ్డి	ఎమ్మిగనూర్‌ఫామ్ (ఓడీపై డీఏవో ఆఫీసు)	ఆదోని
షేక్షావలి	ప్యాపిలి	నందికొట్కూరు
శ్రావణి	నందికొట్కూరు	తంగడంచెఫామ్
రాజేష్	ఆలూరు	ప్యాపిలి
దేవభూషణ్ కుమార్	తంగడంచెఫామ్	ఆలూరు టెక్నికల్
పవన్‌కుమార్	కోవెలకుంట్ల టెక్నికల్	వెలుగోడు
ఆనంద్	చిత్తూరు	హొళగొంద
జ్యోతి	అనంతపురం	కోవెలకుంట్ల టెక్నికల్

బదిలీ అయిన డిప్యూటీ సర్వేయర్ల వివరాలు ఇలా

పేరు	ప్రస్తుతం స్థానం	బదిలీఅయిన స్థానం
జి.తిమ్మారెడ్డి	కర్నూలు	గాలివీడు,అన్నమయ్యజిల్లా
ఎస్.అతీఫ్	కర్నూలు	నంద్యాల
అరుణజ్యోతి	దేవనకొండ	ఆలూరు
ఈశ్వరప్రసన్న	ఆలూరు	ఓడిచెర్వు, సత్యసాయి జిల్లా
అశోక్	ఎమ్మిగనూరు	ఎన్‌పీకుంట, సత్యసాయి జిల్లా
మల్లేశ్వరి	కర్నూలు	పాణ్యం
శ్రీధర్	కర్నూలు	చిత్తూరు ఏడీ ఆఫీస్